


నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

శనివారం 21 ఫిబ్రవరి 2026    5 పేజీలు

## ఆయిల్ ఫాం ప్లాంటేషన్‌పై

# రైతులకు అవగాహన కల్పించాలి

- ఆయిల్ ఫాం సాగుకు రైతులు ముందుకు రావాలి
- రైతులు ఈ పంటల సాగుతో లాభాలు పొంది ఆనందంగా జీవించాలి
- పచ్చని పొలాలతో కళకళలాడాలి
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2లో

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి






## కేంద్ర ప్రభుత్వ పథకాలను

# ప్రజలకు వివరించాలి

- ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

సూర్య- బిక్కనూర్

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి పార్టీ కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో రెడ్డి కళ్యాణ మండపంలో నిర్వహించిన మండల స్థాయి పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతుందని, కాంగ్రెస్ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ కేంద్రంలో బిజెపి చేస్తున్న అభివృద్ధి పనులను వివరించాలన్నారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ - బిఆర్ఎస్ ఏకమయ్యారని, విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, ఈ విషయాలను గ్రామాలలో ప్రజలకు వివరించాలని, పార్టీ కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. మూడు సంవత్సరాలలో మండలంలో పదవులను ఆశించకుండా భారతీయ జనతా పార్టీలో పనిచేస్తున్న బిజెపి నాయకులకు (మిగతా 2లో)

## రెసిడెన్షియల్ స్కూల్స్, భవిత కేంద్రాల

# నిర్వహణ మరింతగా మెరుగుపడాలి

- మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష

2లో

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



# బాల్కొండలో గంజాయి గ్యాంగ్ బట్టబయలు

- 1.2 కిలోల గంజాయి స్వాధీనం, ఆరుగురు అరెస్ట్

సూర్య బాల్కొండ

2లో



## క్రీడలకు పనికిరాని

# క్రీడా ప్రాంగణాలు

- గ్రామాల్లో నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు.
- మౌలిక వసతులు లేక వెల వేలబోతున్న క్రీడాప్రాంగణాలు.
- క్రీడా సామాగ్రి ఏర్పాటు చేస్తే క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరం.

సూర్య,బీర్కూర్

తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి క్రీడా ప్రాంగణాలు క్రీడా సామాగ్రి లేక వెలవెలబోతున్నాయి. పేరుకు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినప్పటికీ మౌలిక వసతులు క్రీడా పరికరాలు ఏర్పాటు చేయకపోవడముతో క్రీడాకారులకు ఉపయోగపడని విధంగా ఉన్నాయి. ప్రతి గ్రామ పశీచాయతీ పరిధిలో గత రెండు సంవత్సరాల క్రితం గ్రామాలలోని చైతన్యవంతులని, యువకులను క్రీడాకారులుగా తయారు చేయడమే ముఖ్య ఉద్దేశంగా ఏర్పాటు చేసినటువంటి క్రీడా ప్రాంగణాలు చెత్త కుప్పలు, ముళ్ళ పొదలతో నిండిపోయాయి. దీనిపైన నూతనంగా ఎన్నికైన సర్పంచులు కానీ అధికారులు కానీ చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం. 2లో



# ఆయిల్ ఫాం ప్లాంటేషన్‌పై రైతులకు అవగాహన కల్పించాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని పాల్వంచ మండల కేంద్రం లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం పాల్వంచ శివారులో వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫాం మాస్ ప్లాంటేషన్ మొక్కలను హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా , శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ లతో కలసి మొక్కలు నాటారు. కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రైతు సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ఆయిల్ పామ్ సాగులో అంతర పంటలను కూడా సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ మిషన్ వంటనూనెలు -- ఆయిల్ పామ్ ఎన్ ఎం ఈ ఓ –ఓ పి గోపిపథకం కింద ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తున్నదని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆదాయం పెంచుకోవాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేయనున్న పామాయిల్ మిల్ ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు గెలలను కొనుగోలు చేసి, 14 రోజుల్లోపే రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయనున్నట్లు తెలిపారు.ప్రపంచంలో అత్యధికంగా వంటనూనెల దిగుబడిని ఇచ్చే పంటలలో ఆయిల్ పామ్ ప్రధానమైనదని సంవత్సరానికి హెక్టారుకు 4 నుండి 6 మెట్రిక్ టన్నుల ఎం టీ నూనె దిగుబడిని ఇచ్చే ఈ పంట, ప్రపంచ వంటనూనెల ఉత్పత్తిలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జాతీయ మిషన్ వంటనూనెలు -- ఆయిల్ పామ్ ఎన్ ఎం ఈ ఓ,–ఓ పి పథకాన్ని పురస్కరించుకుని, కేంద్ర వ్యవసాయ శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరస్పర సమన్వయం తో ఉద్యానశాఖ ద్వారా కామారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తోందన్నారు. ఈ క్రమంలో బహుళజాతి సంస్థ హిందూస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్ ఎచ్ యూ ఎల్ కు జిల్లాలో ఆయిల్ పామ్ తోటల అభివృద్ధి బాధ్యతలు అప్పగించడం జరిగిందని, ఆయిల్ పామ్ చట్టం -- 1993 ద్వారా రైతుల ప్రయోజనాల పరిరక్షణకు చర్యలు తీసుకోబడినవి. జిల్లాకు కేటాయించిన కంపెనీ నర్సరీలను అభివృద్ధి చేసి రైతులకు నాణ్యమైన మొక్కలు సరఫరా చేయడంతో పాటు సాంకేతిక సలహాలు అందిస్తుంది. వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో ఎన్ ఎం ఈ ఓ –ఓ పి – ఓ పి పథకం క్రింద ప్రభుత్వం మొదటి నాలుగు సంవత్సరాల కాలానికి ఎకరాకు గరిష్టంగా రూ. 50,918 వరకు (పథకం నిబంధనల ప్రకారం) రాయితీ అందిస్తుంది. ఈ రాయితీ మొక్కలు, ఎరువులు, అంతరపంటసాగు , సాగు పరికరాల ఏర్పాటు కోసం అందించబడుతుంది.మొక్కల కోసం రైతు తన వాటాగా ఒక్క మొక్కకు రూ. 20 చెల్లించవలసి ఉంటుంది. బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్) పరికరాల ఏర్పాటు కోసం కూడా పథకం మార్గదర్శకాల ప్రకారం రైతు వాటా చెల్లించాలి.హెచ్ యూ ఎల్ సంస్థ ప్రత్యేక పథకం కింద, ఎన్ ఎం ఈ యు – ఓ పి పథకానికి అదనంగా రైతులను ప్రోత్సహించేందుకు ఎకరాకు రూ. 5,000/– ఒకేసారి డ్రిప్ ఇరిగేషన్ మద్దతు అందించబడుతుంది. ఈ మొత్తం నేరుగా డ్రిప్ ఇరిగేషన్ సంస్థకు చెల్లించబడుతుందనీ ఆయిల్ పామ్ సాగుకు దాదాపు అన్ని రకాల నేలలు అనుకూలం. అయితే నీటి వసతి తప్పనిసరి. నీరు నిల్వ ఉండని, అధిక సేంద్రియ పదార్థం కలిగి నీరు సులభంగా జొరబడే నేలలు ఉత్తమం. ఉదజని సూచిక పి హెచ్ 6.5 నుండి 7.5 మధ్య ఉండడం అనుకూలమని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలను వివరించి, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను వినియోగించుకొని ఆదాయం పెంచుకోవాలని ఈ కార్యక్రమాన్ని హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సందర్భంగా అత్యధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా అనేక ఉత్పత్తులు తయారు చేసే ప్రముఖ సంస్థ హిందూస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్‌కు కామారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ సాగు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రైతులు ఆర్థికంగా బలపడేలా కంపెనీ పూర్తి సహకారం అందించాలని సంస్థ ప్రతినిధులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలిక ఆదాయం అందించే పంటగా మారుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ మిషన్ వంటనూనెలు -- ఆయిల్ పామ్ ఎన్ ఎం ఈవో –ఓపి పథకం ద్వారా అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాల్వంచ మండలంలో ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమైన నేలలు, నీటి వనరులు ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ మధుమోహన్, ఎం అర్ ఓ,వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ , సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# క్రీడలకు పనికిరాని క్రీడా ప్రాంగణాలు.

**సూర్య,బీర్కూర్**

ప్రాంగణాలు ఏర్పాటు చేయడానికి ఉన్న శ్రద్ధ ప్రాంగణాల్లో క్రీడా పరికరాలు ఏర్పాటు చేయకపోవడములో వారి పనితనానికి నిదర్శనంగా తెలుస్తుంది. రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో పథకాలు సాధించాలంటే ముందు గ్రామాలలో నుండే ప్రతిభావంతులైన యువకులు పుట్టుక రావడం ఎంతో ముఖ్యమని గమనించాలని కోరుతున్నారు.

**- క్రీడా ప్రాంగణాలతో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం.**

గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసినటువంటి క్రీడా ప్రాంగణాల వల్ల ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అయ్యాయే కానీ క్రీడాకారులకు ఏమాత్రం ఉపయోగపడని విధంగా ఉన్నాయి ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఈ క్రీడా ప్రాంగణాలు సరైన నిర్వహణ లేక విలువ కోల్పోతూ ఉన్నాయి అవసరమైన క్రీడా పరికరాలు ఏర్పాటు చేస్తే చిన్నారులు, యువకులు క్రీడలకు దూరం అవ్వడం కాకుండా శారీరక దృఢత్వం మరియు క్రీడా ప్రతిభ పెంపొందుతుంది. భవిష్యత్తులో క్రీడలలో పథకాలు సాధించాలంటే ముందు గ్రామాలలోని క్రీడా ప్రాంగణాలలో వసతులు ఏర్పాటు చేయాలని ఎంతో మంది యువకులు కోరుతున్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

**(మొదటి పేజి తరువాయి)**

కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడం ఖాయమని, పార్టీ నాయకులు కార్యకర్తలుకష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



జిల్లా కేంద్రానికి పర్యటన నిమిత్తం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి చైర్ పర్సన్ ని అభినందిస్తూ కామారెడ్డి నగరాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని సూచించారు. ఇప్ప ఉమారాణి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం తరుపున తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని కోరుతూ షాలువాతో సత్కరించడం జరిగింది.అలాగే జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర లను కూడా మున్సిపల్ చైర్ పర్సన్ మర్యాద పూర్వకంగా శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, కామారెడ్డి మండల అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, సీనియర్ నాయకులు ఇప్ప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండలో గంజాయి గ్యాంగ్ బట్టబయలు

## - 1.2 కిలోల గంజాయి స్వాధీనం, ఆరుగురు అరెస్ట్

**సూర్య బాల్కొండ**

నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాల్కొండ పోలీస్ స్టేషన్ పోలీసులు మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున ప్రత్యేక దాడి నిర్వహించి గంజాయి విక్రయిస్తున్న గ్యాంగ్‌ను పట్టుకున్నారు.విశ్వసనీయ సమాచారం మేరకు బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని ఖాళీ ప్రదేశంలో గంజాయి విక్రయానికి సిద్ధంగా ఉన్న నిందితులను అదుపులోకి తీసుకుని తనిఖీలు చేయగా 1.2 కిలోల ఎండు గంజాయి, 6 స్మార్ట్ ఫోన్లు, ఒక హీరో ప్యాషన్ ప్రో బైక్, జిప్‌లాక్ కవర్లు, ప్లాస్టిక్ కవర్లు, చేతి సంచి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.30,000గా పోలీసులు తెలిపారు.నిందితులుమొహమ్మద్ అమ్జత్ అలీ (పెర్కిట్), మొహమ్మద్ నయీమ్ (పెర్కిట్), ఆద్నాన్ (ఆర్మూర్), చిల్వేరు మనోజ్ కుమార్ (కిసాన్ నగర్), జక్కుల గోవింద్ (బాల్కొండ) మరియు ఒక బాల నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఇంకా మున్ని (కిన్వాట్), వహీద్ సుల్తాన్, సోఫియాన్, మోసిన్ (ఆర్మూర్) పరారీలో ఉన్నట్లు తెలిపారు.విచారణలో వెలుగులోకి వచ్చిన వివరాలు ప్రధాన నిందితుడు అమ్జత్ అలీ మహారాష్ట్ర రాష్ట్రంలోని కిన్వాట్ ప్రాంతం నుంచి కిలోకు సుమారు రూ.20 వేల చొప్పున గంజాయి కొనుగోలు చేసి బాల్కొండ, పెర్కిట్, ఆర్మూర్ ప్రాంతాల్లో చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది.5 గ్రాముల ప్యాకెట్లను రూ.400--500లకు విక్రయిస్తూ, ఒక్కో ప్యాకెట్‌పై రూ.100 కమిషన్ విధానంలో ఇతర నిందితులను ఏజెంట్లుగా ఉపయోగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. యువతను లక్ష్యంగా చేసుకుని మొబైల్ ఫోన్ల ద్వారా ఆర్డర్లు తీసుకుని సరఫరా చేస్తున్నట్లు బయటపడింది.గంజాయి విక్రయంలో బాలుడిని ఉపయోగించినందుకు జువెనైల్ జస్టిస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, బాల నిందితుడిని సంబంధిత అధికారుల ముందు హాజరు పరుస్తారు. మిగతా నిందితులను రిమాండ్‌కు తరలిస్తామని తెలిపారు.పోలీసులపై ప్రశంసలుఈ కేసును ఛేదించడంలో ముఖ్యపాత్ర పోషించిన ఆర్మూర్ రూరల్ సీఐ జాన్ రెడ్డి, బాల్కొండ ఎస్ఐ శైలేందర్, కానిస్టేబుళ్లు శంకర్, భారత్ గౌడ్, హోంగార్డ్ నవీన్‌లను నిజామాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. సాయి చైతన్య అభినందించారు.



# రెసిడెన్షియల్ స్కూల్స్, భవిత కేంద్రాల నిర్వహణ మరింతగా మెరుగుపడాలి

## - మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, భవిత కేంద్రాల నిర్వహణ తీరుతెన్నులపై కలెక్టర్ ఇలా త్రిపాఠి మండల ప్రత్యేక అధికారులతో శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా స్పెషల్ ఆఫీసర్లు జరిపిన క్షేత్రస్థాయి సందర్శనలు, ఆయా పాఠశాలల్లో వారు గమనించిన అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయా స్కూళ్లలో నెలకొని ఉన్న స్థితిగతులు, పెండింగ్ పనులు, ఎం.ఎస్.ఓ లు సందర్శించిన దృశ్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. క్రమం తప్పకుండా క్షేత్రస్థాయి పరిశీనలు కొనసాగించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఎంఎస్ఓలకు ఆదేశించారు. జిల్లాలో ఇప్పటికే అందుబాటులో ఉన్న భవిత కేంద్రాల నిర్వహణ మరింతగా మెరుగుపడాలని, వివిధ దశలలో నిర్మాణాలలో ఉన్న కేంద్రాల పనులను వేగంగా పూర్తి చేయించాలని సూచించారు. మంజూరీలు తెలుపబడిన అన్ని పనులను మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులకు గడువు విధించారు. రెసిడెన్షియల్ స్కూల్స్, వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు భోజనం మెనూ ప్రకారం అందుతుందా లేదా అన్నది పరిశీలించాలని, మెనూ పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. కలుషిత ఆహారం వంటివి చోటుచేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కేజీబీవీలు సహా అన్ని బాలికల విద్యాలయాల్లో సీ.సీ టీ.వీలు వర్కింగ్ కండీషన్ లో ఉండాలని, అవసరమైన చోట వెంటనే మరమ్మతులు చేయించాలని అన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ, భద్రతకు ఎనలేని ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్, డీఈఓ అశోక్, ఆర్.సీ.ఓలు, ఇంజినీరింగ్ విభాగం అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంత సమాజమే లక్ష్యం

**- ఆహార భద్రత చట్టం 2013 పకడ్బందీగా అమలు చేయాలి - రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య కామారెడ్డి,జిల్లా ప్రతినిధి**




ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పోడు కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కామారెడ్డి కలెక్టరేట్లో ఆహార భద్రత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకు ముందు రామారెడ్డి మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు.ఆహార భద్రత చట్టం 2013 కింద అమలవుతున్న పథకాల పై క్షేత్ర పర్యటనలు నిర్వహించి, కలెక్టరేట్ లో సంబంధిత పౌర సరఫరాల , జిల్లా మహిళా సంక్షేమ కార్యక్రమాల పై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆహార భద్రత చట్టం పకడ్బందీగా అమలు చేయాలని,ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని అందుకు అధికారులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలని తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు, సంక్షేమ పథకాలు పేదలకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. లబ్ధిదారులకు గల చట్టబద్ధమైన హక్కులను అమలు చేయాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో నాణ్యత ప్రమాణా లు పాటించి మెనూ ప్రకారం పౌష్టికాహారం అం దించాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ కేంద్రాల్లో బరువు తక్కువ ఉన్న పిల్లలకు, గర్భిణు లకు, బాలింతలకు కోడిగుడ్లు, పోషకాహారం కచ్చితంగా అందించాలని అన్నారు, స్టాక్ రిజిస్ట ర్లు సరిచూసుకోవాలని జిల్లా మహిళ సంక్షేమాధికారికి సూచించారు. ఈ సందర్భంగా రేషన్ షాప్ దుకాణాల పనితీరు, ఆహారధాన్యాల కేటాయింపు, లిఫ్టింగ్ పంపిణీ విధానం, పారదర్శకత చర్యలను సమీక్షించారు. స్టాక్ రిజిస్టర్లు, అమ్మకాల రిజిస్టర్లు, కేటాయింపు ఉత్తర్వులు , ఇ-పోస్ లావాదేవీల నిర్వహణను పరిశీలించి లబ్ధిదారులకు ఆహార ధాన్యాలు సకాలంలో అందుతున్నాయా, దారి మళ్లింపు, అక్రమాలు జరుగుతున్నాయా అనే అంశాలపై ,ICDS PM POSHAN పథకాల కింద పోషకాహార సహాయం అమలు, సరఫరా నాణ్యత, క్రమబద్ధతను . అలాగే ప్రసూతి ప్రయోజన పథకం అమలుపై వివరాలు, NFSA కింద అర్హత కలిగిన కుటుంబాల గుర్తింపు, కవరేజ్ స్థితి, జిల్లా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పనితీరు, నిర్దేశిత గడువులో ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై సమీక్షించారు. సామాజిక తనిఖీలు, విజిలెన్స్ కమిటీల పనితీరు, నిల్వ కేంద్రాలు గోదాముల పరిస్థితి, నాణ్యత సంరక్షణ చర్యలపై నివేదికలు లబ్ధిదారులకు నాణ్యమైన ఆహార ధాన్యాలు పారదర్శకంగా, సకాలంలో అందేలా తదితర అంశాల పై చర్చించి అధికారులు చర్యలు తగు తీసుకోవాలని సూచించారు.ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ విక్టర్, తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఆనంద్, గోవర్ధన్ రెడ్డి, శారద, భారతి, జ్యోతి, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందించి ప్రభుత్వం అండగా ఉండాలి

**- రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు,**
**- ఆన్లైన్ బుకింగ్ విధానం రద్దు చేసి పాస్‌బుక్ ద్వారా సరఫరా చేయాలి.**
**- మాజి జడ్పీటీసీ మనోహర్ రెడ్డి డిమాండ్.**

**సూర్య, నాగిరెడ్డి పేట్**



వ్యవసాయం రంగంలో కష్టపడి పంటలు సాగిస్తున్న రైతులు యూరియా లభించక ఇబ్బందులు పడుతున్నారని మాజీ జడ్పిటిసి ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.రైతులు చెప్పినట్లయితే, యూరియా కోసం ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థ వాస్తవ రైతులకూ సరఫరా రాకుండా ఉంది. ఇది పంటల సాగింపులో అడ్డంకి కలిగిస్తోందని, రైతుల ఆందోళనను కలిగిస్తోందని ఆయన తెలిపారు.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వం వెంటనే ఆన్‌లైన్ బుకింగ్ విధానాన్ని రద్దు చేసి, రైతు వ్యవసాయ పాస్‌బుక్ ఆధారంగా యూరియా సరఫరా చేయాలని మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు."రైతుల పక్కన ప్రభుత్వం నిలబడాలి. పంటల సాగింపులో తగిన సమయానికి ఎరువులు అందించడం ద్వారా రైతుల సమస్యలను త్వరగా పరిష్కరించాలి" అని ఆయన వివరించారు.

## శివాజీ జయంతిని పురస్కరించుకొని ప్యాడ్లు అందజేత

**సూర్య రెంజల్**



చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరిం చుకోని విద్యార్థులకు ప్యాడ్ లను ఉచితంగా శివాజీ సేవాసమితి ఆధ్వర్యంలో అందజేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రైమరీ పాఠశాలలో గల విద్యార్థులకు సుమారు 25 మందికి ఉచితంగా శివాజీ చత్రపటం ఉన్నటువంటి ఎగ్జామ్స్ ప్యాడ్ లను అందజేశారు. విద్యార్థులు శివాజీ యొక్క జీవిత చరిత్రను తెలుసుకొని ఆయన చూపించిన బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ సేవాసమితి సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారు.

## బిజెపి నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**



భారతీయ జనతా పార్టీ జిల్లా కోశాధికారి రెడ్డిగారి రమేష్ రెడ్డిని శుక్రవారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి పరామర్శించారు. ఇటీవల రమేష్ రెడ్డి తల్లి రాజమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని మండలంలోని రామేశ్వర్ పల్లెలో ఉన్న ఆయన ఇంటిలో పరామర్శించారు. గుండె నిబ్బరంతో ఉండాలని,రాజమ్మ ఆత్మకు శాంతి కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంటా జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకుడు శ్రీధర్ రెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు నాగర్తి నరేందర్ రెడ్డి పార్టీ నాయకులు ఉన్నారు

## రోడ్డు వెడల్పు పనులను పూర్తి చేయాలి

**సూర్య- బిక్కనూర్**




మండల కేంద్రంలో గత ప్రభుత్వ హాయంలో మొదలు పెట్టిన రోడ్డు వెడల్పు పనులు మధ్యలో నిలిచిపోయాయని, వెంటనే రోడ్డు వెడల్పు పనులను చేపట్టాలని, రోడ్డుకు ఇరువైపులా మురికి కాల్వలను నిర్మించాలని, అలాగే స్థానిక బస్టాండులో మూత్రశాలలను నిర్మించాలని గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు తీర్మానం చేశారు. శుక్రవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ రేఖ సుదర్శన్ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేఖ మాట్లాడుతూ తనను గెలిపించిన ప్రజల కోసం తన కూతురి భర్త రోడ్డు ప్రమాదంలో మరణిం చిన బాధను దిగమింగుకొని సమస్యలను పరిష్కరిస్తున్నట్లు, దీనిని గమనించకుండా కొందరు తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సూచించిన పనులను వచ్చే గ్రామ సభ వరకు మొదలు పెడతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహకా రంతో పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యానిర్వహణ అధికారి మహేష్ గౌడ్, వార్డు సభ్యులు, ఆయా శాఖల అధికారులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## డాక్టర్ నాగేశ్వర్రావు కుమారుడి పెళ్లి కి ఎమ్మెల్యే తో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్

**- పలువురు కౌన్సిలర్లు హాజరు**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డిపట్టణ కేంద్రంలోనీ ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగేశ్వరరావు (శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్) వారి కుమారుని వివాహ వేడుకలకు హాజరైనారు శుక్రవారం నానక్ రాం గూడ లోని ప్రదాన్ కన్వెన్షన్ లో జరిగిన పెళ్లి శుభకార్యానికి ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తో పాటు మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ తో పాటు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి పలువురు కౌన్సిలర్స్ జిల్లా వైశ్య అధ్యక్షుడు కంచర్ల బాలకిషన్ గుప్తా తో పాటు ఎల్లారెడ్డి పాత్రికేయులు, ఎల్లారెడ్డి పట్టణ ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.నూతన దంపతులకు తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## వనదుర్గ పెద్దమ్మ కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని శివాయి పల్లిలో ముదిరాజ్ సంఘ సభ్యు ల ఆహ్వానం మేరకు శుక్రవారం నిర్వహించిన శ్రీ శ్రీ వన దుర్గ పెద్దమ్మ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్ కు ఎంపిక

**సూర్య వేల్పూర్**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోతే గ్రామానికి చెందిన ఎం. రూప సీఎం కప్ రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మంచిర్యాల సురేష్ కుమార్ తెలియజేశారు. జిల్లా స్థాయిలో బాల్కొండ నియోజకవర్గ స్థాయి నుండి కబడ్డీ టోర్నమెంట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనది. రాష్ట్ర స్థాయికి ఎంపికైనందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్య గణేష్, ఉపాధ్యాయ బృందం మరియు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మంచిర్యాల సురేష్ కుమార్, అభినందించారు.

## ఇందిరమ్మ నూతన గృహప్రవేశం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం లక్కోరా గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారు ముత్యాల సంధ్యా ప్రభాకర్ గృహ నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంగా గృహప్రవేశ కార్యక్రమాన్ని చేసుకున్నారు. దీనికి ముఖ్యఅతిథిగా బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి పాల్గొన్నారు. తనకు ఇంటిని మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. లబ్ధిదారులకు ముత్యాల సునీల్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి ఫోటోని బహూకరించారు. అనంతరం ముత్యాల సునీల్ రెడ్డిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుభాష్, ఆత్మరాం, జాగిర్యాల చరణ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాడ్వాయిలో హుండీ చోరీ కేసులో నిందితుల అరెస్ట్

**- పెట్రోలింగ్ సిబ్బంది చాకచక్యంతో దొంగతనానికి ఉపయోగించిన సామగ్రి, నగదు స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన తాడ్వాయి ఎస్ఐ నరేష్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడ్వాయి గ్రామంలో ఉన్న శబరీ మాత ఆశ్రమానికి ఎదురుగా ఉన్న కొండపై గల హనుమాన్ దేవాలయంలో జరిగిన హుండీ చోరీ కేసును పోలీసులు వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈనెల 19ఉదయం సుమారు 04.00 గంటల సమయంలో తాడ్వాయి గ్రామంలోని శబరీ మాత ఆశ్రమానికి ఎదురుగా ఉన్న కొండపై గల హనుమాన్ దేవాలయంలో చోరీ ఘటనపై పూజారి శ్రీ శీతారాందాస్ త్యాగి గారు, తాను తేదీ 18 రాత్రి దేవాలయాన్ని తాళం వేసి మరుసటి 19ఉదయం దేవాల యాన్ని తెరవ డానికి వెళ్లగా, దేవాలయం ముందు ఉన్న ఇనుప హుండీ తాళం పగులగొట్టి ఉన్నదని, అందులో ఉన్న కొంత నగదును దొంగిలించారని ఇచ్చిన ఫిర్యాదుపై తాడ్వాయి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించారు. కేసు వివరాల్లోకెళ్తే: తేది 20ఉదయం హోం గార్డ్ బాలాజీ మరియు పోలీస్ కానిస్టేబుల్ అనిల్ గారు పెట్రోలింగ్ విధుల్లో భాగంగా తాడ్వాయి గ్రామ పరిధిలో గస్తీ నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతుండటం గమనించి వెంటనే వెంబడించి పట్టుకున్నారు. విచారణలో అతను పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో పాటు అతని షర్ట్‌పై తాజాగా ఉన్న కలర్ గుర్తించడం వల్ల మరింత అనుమానం కలిగింది.అతనిని పోలీస్ స్టేషన్‌కు తరలించి సాంకేతిక ఆధారాలతో పరిశీలించగా, అతని పేరు గోడండ్ల పావులు, రాంపూర్ గ్రామం, లింగంపేట మండలానికి చెందినవాడని గుర్తించారు. తదుపరి విచారణలో, తాడ్వాయి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో 18/19,రాత్రి హుండీ చోరీ చేసినట్లు మరియు మళ్లీ చోరీ చేయడానికి వచ్చిన సమయంలో పోలీసులకు పట్టుబడ్డట్లు ఒప్పుకున్నాడు.అలాగే నిందితుడు గతంలో ఎల్లారెడ్డి మరియు నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఐదు దేవాలయ హుండీ చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు తేలింది. ఇటీవల జనవరి 28.న పాత కేసులో బెయిల్‌పై విడుదలైనట్లు కూడా విచారణలో వెల్లడైంది.

**అరెస్ట్ & స్వాధీనం:**

నిందితుడు గోడండ్ల పావులను అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి క్రింది వస్తువులను స్వాధీనం చేసుకున్నారు: దొంగతనానికి ఉపయోగించిన ఐరన్ రాడు పగులగొట్టిన హుండీ తాళం రూ. 200/- నగదు కలర్ మరకలు ఉన్న షర్ పెట్రోలింగ్ విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించి, నిందితుడిని వెంటనే పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన హోం గార్డ్ బాలాజీ మరియు పోలీస్ కానిస్టేబుల్ అనిల్ గారిని జిల్లా ఎస్పీ అభినందించినట్లు తాడ్వాయి ఎస్ఐ నరేష్ తెలిపారు.

## వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా స్పెషల్ డ్రైవ్

**-లింగంపేట్ ఎంపీడీవో నరేష్**

**సూర్య,లింగంపేట్**



రానున్న వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్టు ఎంపీడీవో నరేష్ తెలిపారు. ఆయన శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలోని వాటర్ ట్యాక్ లను గ్రామ సర్పంచ్ కౌడ రవీందర్, పాలకవర్గ సభ్యులతో కలిసి పరిశీలించారు.సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా 250 కిలో లీటర్స్,90 కిలో లీటర్స్ ట్యాంక్ లను క్షేత్రస్థాయి లో సందర్శించి ట్యాంకులను శుభ్రం చేయిస్తూ నీటి ఇబ్బందులు రాకుండా చూడాలని పంచాయతీ ఈవో కు సూచించారు.వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా గ్రామానికి అనుకోని ఉన్న నల్లల మంచినీళ్ల బావిని పునరుదరిస్తే నీటి సమస్యలు రావని పాలకవర్గ సభ్యులు ఎంపీడీవో, సర్పం చ్,మిషన్ భగీరథ ఏఈల దృష్టికి తీసుకువచ్చారు.గత 30 సంవత్సరాల క్రితం ఆ బావి నుండి లింగంపేట్ గ్రామానికి కొదువ లేకుండా నీళ్లు సర ఫరా అయ్యేవని గుర్తు చేశారు.స్పందించిన వారు త్వరలోనే ఆ పనులు చేపట్టి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు.జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో మధ్యాహ్న భోజనాలను మండల విద్యాధికారి షౌకత్ అలీతో కలిసి తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాల ని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు.అనంతరం మోతే గ్రామాన్ని సందర్శించి గ్రామంలో సర్పంచ్ తో కలిసి డ్రై డే ఫ్రైడే లో భాగంగా పాల్గొని మొక్కలకు నీళ్లు పట్టారు.వీరి వెంట ఉప సర్పంచ్ ప్రసాద్ గౌడ్, పంచాయతీ ఈవో శ్రావణ్ కుమార్,మిషన్ భగీరథ ఏఈ రజనీకాంత్,గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు గుండ బాల్ కిషన్,పారిపల్లి సంతోష్,కదారి రమేష్,వాటర్ మెన్ లు ఫసి,అజాం,నర్సింలు,ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**సూర్య ఇందూర్**



ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1995-97 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక జివిఆర్ ఫంక్షన్ హాల్లో 30 వసంతాల అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో ఆనాటి పూర్వ విద్యార్థులు అధ్యాపకులతో తమకున్న అనుబంధాలను, తోటి విద్యార్థులుతో అనుభూతులను ఆనందంగా పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఆధ్యాపకులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటేశ్వర్లు శ్రీనివాస్ రెడ్డి రామకృష్ణ ప్రసాద్, జి ఎల్ వి ప్రసాద్, నీల రమేష్, పూర్వ విద్యార్థులు కట్ట సతీష్ ,కట్ల శ్రీనివాస్, శెట్టి రాజేందర్, బిల్లా శంకర్, ఎల్ది శ్రీనివాస్, గంప హరీష, బోసారం గంగాధర్, తోట వనిత, వనజ, మాధవి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు

**-కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిబంధనలు ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ అధ్యక్షతన ఐడీఓసీలో గర్భస్తపూర్వ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశము జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ అన్ని ప్రమాణాలు పాటిస్తూ అర్హతలు ఉన్న స్కానింగ్ కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయాలన్నారు. జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలన్నీ రికార్డులను, రిపోర్టులను క్రమం తప్పకుండా నమోదు చేయాలని, లేనిచో వారికి రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయకూడదని అన్నారు. పిసిపిఎన్డిటి చట్టంపై విస్తృతంగా అవగాహన సదస్సులను నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, పీ.ఓ లు సుప్రియ, శిఖర, డిప్యూటీ డీఎంహెచ్ఓలు అశ్విని, సమత, రెడ్ క్రాస్ ప్రతినిధి బుస్స ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇళ్ళు

**- బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్**

**సూర్య బాల్కొండ**



పేదవారి ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇండ్లు నిలుస్తున్నాయని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు.శుక్రవారం ఆయన బాల్కొండ నియోజకవర్గం లోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమాలలో పాల్గొని ప్రారంభిం చారు.బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామంలో షబానా బేగం, ఇంది రమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని బహుకరించారు.బాల్కొండ మండలం నాగపూర్ గ్రామం లోని నవీన్ యాదవ్ నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్ర మంలో పాల్గొని వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని బహుకరి ంచారు బాల్కొండ మండల కేంద్రంలో నాగేష్ ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని బహుకరించారు. నియోజకవర్గంలో అర్హత కలిగి ఉండి ఇల్లు కట్టుకోవాల నుకునే ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఈ సందర్భ ంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు,సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ముగిసిన వార్డు సభ్యులకు శిక్షణా తరగతులు

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలోని 13 గ్రామపంచాయతీలకు చెందిన వార్డు సభ్యులకు గత నాలుగు రోజుల నుండి రైతు వేదిక కార్యాలయంలో మండల పరిషత్ అధికారి శ్రీనిధి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహి ంచారు. అనంతరం ఎంపీడీవో శ్రీనిధి మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమం నూతన వార్డు సభ్యులకు ఎంతగానో ఉపయోగపడుతుందని గ్రామంలో పారిశుధ్యం, తాగునీరు, ప్రభుత్వ పథకాలు అమలు తీరుపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. అనంతరం వార్డు సభ్యులకు శిక్షణకు సంబంధించిన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మెహబూబ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో ఎంపీడీవో పర్యటన

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలో నీటి పారుదల దినోత్సవాన్ని పురస్కరి ంచుకుని ఎంపీడీవో బాలకృష్ణ పలు ప్రాంతాలను సందర్శించారు. శివై పల్లిలోని పీపీ విలేజ్‌లో కంపోస్ట్ షెడ్‌ను తనిఖీ చేసి నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం రాజంపేటలో కొనసాగుతున్న ఎన్ఆర్ఇజిఎస్ పనుల స్థలాన్ని పరిశీలించి పనుల నాణ్యతను సమీక్షించారు. కార్మికులకు తగిన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీఓ, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు

## కోదండ రామ చంద్ర స్వామి అలాయ హుండీ లెక్కింపు

**సూర్య బాల్కొండ / మెండోరా**



శ్రీ కోదండ రామ చంద్ర స్వామి దేవస్థానం దేవాదాయ ధర్మాదాయ శాఖ మెండోరా మండలం పోచంపాడు మం!! మెండోరజి!!నిజామాబాద్ నందు ఈరోజు హుండీ లెక్కింపు జరిగినది నోట్ల ద్వారా రూ 12,300నాణెముల ద్వారా రూ 3,793 మొత్తం రూ 16093,ఆదాయము వచ్చినది అని తెలిపా రు,ఈ హుండీ లెక్కింపు నందు బి.కమల పరిశీలకులు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ కార్య నిర్వహణ అధికారి జి వేణు జూనియర్ అసిస్టెంట్ రఘునాథ్ అర్చకులు వి.రామ ప్రభు,వి .శరత్ శివరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు కే.రాజేశ్వర్ అంగారి చంద్రశేఖర్ టీ.సీతారామయ్యగారు మరియు భక్తులు కే రమేష్, పి. బాల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు

**సూర్య బాల్కొండ / మెండోరా**



శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం దేవాదాయ ధర్మాదాయ శాఖ మెండోరా మండలం పోచంపాడు గ్రామంలోని శుక్రవారం హుండీ లెక్కింపు జరిగినది నోట్ల ద్వారా రూ 48,2 10,నాణెముల ద్వారా రూ 13,153, మొత్తం రూ 61,363-00 ఆదాయము వచ్చినది అని తెలిపారు ఈ హుండీ లెక్కింపు నందు బి.కమల పరిశీలకులు దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఆలయ కార్య నిర్వహణ అధికారి జి వేణు జూనియర్ అసిస్టెంట్ రఘునాథ్ అర్చకులు సతీష్ శర్మగార శివరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు కే.రాజేశ్వర్ అంగారి చంద్రశేఖర్ టీ.సీతారామయ్యగారు మరియు భక్తులు కే రమేష్, పి. బాల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హెల్త్ మిషన్ జేఏసీ ప్రజా ప్రతినిధుల ములాకత్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఎన్ హెచ్ ఎం జేఏసీ తలపెట్టిన ప్రజా ప్రతినిధుల ములాఖత్ కార్యక్రమంలో భాగంగా బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని కలిసి ఎన్ హెచ్ ఎం ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యల, పెండింగ్లో ఉన్న వేతనాల గురించి, తెలంగాణ రాష్ట్రంలో ఎన్ హెచ్ ఎం ఆరోగ్యశాఖలో 17000 కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. ఎన్నో సంవత్సరాల కల అయిన రెగ్యులరైజేషన్ గురించి చర్చించి వివిధ (9 ) రాష్ట్రాలలో రెగ్యులర్ అయిన జీవోలను వారికి సమర్పించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మనవి చేయడం జరిగిందాన్నారు. ఎలాంటి సమాచారం



లేకుండా 3500 ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను కాంట్రాక్టర్ నుండి ఔట్సోర్సింగ్ కి మార్చి వేశారని తెలపడం జరిగిందని,దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ తమ డిమాండ్లను త్వరితగతిన పూర్తి చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందాన్నారు.ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిష్టియనా కి, ఎన్ హెచ్ ఎం కమిషనర్ సంగీత, సత్యనారాయణ కి ఫోన్ చేసి జీతాలు వెంటనే విడుదల చేయాలని,రెగ్యులరైజేషన్ గురించి ప్రభుత్వ దృష్టిలో ఉందని గుర్తు చేసుకుంటూ, సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి, అసెంబ్లీలో కూడా మాట్లాడతానని హామీ ఇవ్వడం జరిగిందాన్నారు.ఇదిలా ఉండగా ప్రజా ప్రతినిధులు అందరూ ఎన్ హెచ్ ఎం ఉద్యోగస్తులు అందరూ కరోనా కష్టకాలంలో ప్రజల ఆరోగ్యాలను కాపాడారని గుర్తు చేయడం జరిగిందన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ జాక్ కామారెడ్డి జిల్లా నాయకులు తాళ్ళపెల్లి సుమన్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలోనైనా రెగ్యులరైజ్ అయితమని నమ్మకంతో ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ ఎన్హెచ్ఎం ఉద్యోగులు రఘు, శ్రీనివాసు, ఎబినైజర్ , ప్రవీణ ,సురేష్, సవిత, భారతి , తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి

### - ప్రొఫెసర్ హరగోపాల్

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రాష్ట్ర బడ్జెట్లో ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చినట్లు విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని ప్రొఫెసర్ జి.హరగోపాల్ ప్రభుత్వాన్ని కోరారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. రేషనలైజేషన్ పేరుతో ఉపాధ్యాయులను తగ్గించే , పాఠశాలలను మూసివేసే ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం మానుకొని, ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఫెడరల్ విధానానికి వ్యతిరేకంగా విద్యారంగాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకువచ్చే వికసిత భారత్ శిక్ష అభియాన్ బిల్లును వ్యతిరేకించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం నుండి తప్పుకొని ప్రైవేటీకరణకు కార్పొరేటీకరణకు అనుకూలంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు . విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాస్, పి.విజయ రామ రాజు, విద్యార్థి నాయకులు విఠల్, అర్వస్ కన్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్.

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండలంలోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో బాన్సువాడ జూనియర్ సివిల్ జడ్జి వివాహ మహోత్సవ వేడుకలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో బాన్సువాడ జూనియర్ సివిల్ జడ్జి వివాహశీ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు బాన్సువాడ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు బీర్కూర్ గ్రామ సర్పంచ్ ధర్మతేజ తదితర నాయకులు ఉన్నారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి లక్ష 18 వేల విరాళం అందజేత.

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండల కేంద్రం గోపాల్ పేట్ లో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి నాగిరెడ్డిపేట గ్రామానికి చెందిన కుంచార రమేష్, శ్రీనివాస్, లు భారీ విరాళం అందజేశారు. గోపాల్ పేట్ గ్రామ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నాగిరెడ్డిపేట గ్రామానికి చెందిన కుంచారపు రమేష్, శ్రీనివాస్, లు ఒక లక్ష 18 వేల రూపాయలను అయ్యప్ప స్వామి ఆలయ మెట్ల నిర్మాణం కోసం విరాళంగా అందజేసినట్లు సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ తెలిపారు. కుంచారపు రమేష్, శ్రీనివాస్,లకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి దాతలు భారీగా విరాళాలు అందిస్తున్నట్లు, త్వరితగతిన ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వంశీకృష్ణ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అవనీష్, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల్లో వేగం పెంచాలి

### - ఎంపీఓ మలహరి

**సూర్య,లింగంపేట్**

ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల్లో వేగం పెంచాలని ఎంపీఓ మలహరి ఇందిరమ్మ లబ్ధిదారులకు సూచించారు.ఆయన శుక్రవారం లింగంపేట్ మండలంలోని నల్లమడుగు తండా,కోల్పోల్,నల్లమడుగు గ్రామాలను సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై తెలుసుకున్నారు.గ్రామంలో వైకుంఠధామ,కంపోస్ట్ షెడ్డు లను పరిశీలించారు.గ్రామాల్లో పారిశుద్ధ పనులు ఎప్పటి కప్పుడు చేపట్టాలని సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శిలకు సూచించారు.వీరి వెంట వివిధ గ్రామాల సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



## ప్రాణాపాయ స్థితిలో జన్మించిన శిశువుకు 108 సిబ్బంది ప్రాణాధారం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో నిర్జీవ స్థితిలో జన్మించిన శిశువుకు 108 అంబులెన్స్ సిబ్బంది సకాలంలో స్పందించి, మార్గమధ్యంలోనే చికిత్స అందించి ప్రాణాలు కాపాడారు. మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ తరలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. గాంధారి మండలం గొల్లాడి తండాకు చెందిన కేతావత్ సప్నకు కామారెడ్డి సర్వజన ఆసుపత్రిలో ఆడ శిశువు జన్మించింది. అయితే, పుట్టిన వెంటనే శిశువు నిర్జీవ స్థితిలో ఉండటంతో వైద్యులు ఆందోళనకు గురయ్యారు. చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ పృథ్విరాజ్ అత్యవసర చికిత్స అందించినప్పటికీ, శ్వాస ఇబ్బందులు అధికమవడంతో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని నిర్ణయించారు. 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే స్పందించి, శిశువుకు ఆక్సిజన్ అందించారు. మార్గమధ్యంలో శిశువుకు ఫీట్స్ రావడంతో, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కృష్ణస్వామి శిశువు నోటిలోని నురగను సక్షన్ చేసి, అంబుబ్యాగ్ ద్వారా కృత్రిమ శ్వాసను అందించారు. ఈ సకాలంలో అందించిన చికిత్సతో శిశువు పరిస్థితి మెరుగుపడింది. నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి శిశువును తరలించే సమయానికి, ఆమె నాడి, శ్వాస సాధారణ స్థితికి చేరుకున్నాయి. ఆసుపత్రిలో చేర్పించిన అనంతరం, శిశువు తండ్రి కేతావత్ గణేష్ 108 సిబ్బందికి తమ కృతజ్ఞతలు తెలిపారు. వారి సత్వర స్పందన, అందించిన చికిత్స వల్లే తమ బిడ్డ ప్రాణాలతో బయటపడిందని ఆయన పేర్కొన్నారు..

## తండ్రి లాంటి వాడిని విమర్శించడం ఎమ్మెల్యేకు తగదు

**సూర్య- బిక్కనూర్**



తండ్రి లాంటి వాడైనా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అసభ్య పదజాలంతో విమర్శించడం తగదని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రమణారెడ్డికి రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన షబ్బీర్ అలీని విమర్శించే స్థాయి లేదన్నారు. అలాగే సీనియర్ నాయకులైన బద్దం ఇంద్రకరణ్ రెడ్డి ని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డిలను బిజెపి నాయకులు విమర్శించడం మానుకోవాలని, లేనిచో బిజెపి నాయకులను గ్రామాలలో తిరుగనీయమని హెచ్చరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి మండలంలో ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే తన వైఖరి మార్చుకొని అభివృద్ధి కోసం షబ్బీర్ అలీతో కలిసి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బాల్యాల సుదర్శన్, అందే దయాకర్ రెడ్డి, తాటిపాముల లింబాద్రి, దుంపల మోహన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ నేత ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు.

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని జామి మసీద్ లో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పేరుపల్లి సాయిబాబా ఆధ్వర్యంలో శుక్రవారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరు సోదరభావంతో మెలగాలన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో తన వంతుగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులో వివిధ రకాల పండ్లతో పాటు, భోజనం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మసీద్ కమిటీ అధ్యక్షుడు జావిద్, పేరుపల్లి సాయిబాబా, గోపాల్ పేట్ గ్రామ సర్పంచ్ వంశీ కృష్ణ గౌడ్, లను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య, గోపాల్ పేట్ గ్రామ సర్పంచ్ వంశీ కృష్ణ గౌడ్, మసీద్ కమిటీ సభ్యులు, ఫారక్, ముస్లిం సోదరులు, వసీం, బాషు, మైను పాల్గొన్నారు.

## నేడు శ్రీ సంత్ సేవాలాల్ 287వ జయంతి కార్యక్రమం

**సూర్య డిచ్పల్లి**



బంజారాల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ 2 87వ, జయంతి ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఫిబ్రవరి 15 నుండి 25 వరకు నిర్వహించనున్నందున డిచ్పల్లిలో21వ శనివారం రోజున తేదీ 11 గంటలకు డిచ్పల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడానికి బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నామని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు బి. తార చంద్ నాయక్ విలేకరుల సమావేశంలో తెలిపారు. బంజారా సోదరులు మరియు ప్రజా ప్రతినిధులు జిల్లాలోనిఅన్ని మండలాల నుండి గ్రామాల నుండి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు బంజారా భవనం నిర్మాణం కొరకు ప్రభుత్వం నుండి రెండు ఎకరాల స్థలం డిచ్పల్లి మండలం నడపల్లి శివారులో కేటాయించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి నిజాంబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ భూపతి రెడ్డి హాజరై నూతన బంజారా సేవా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ మరియు శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ జన్మదిన వేడుకలు భోగి బండారు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు తారా చందు నాయక్, నిజామాబాద్ జిల్లా బంజారా సేవా సంఘం అధ్యక్షులు బాబురావు నాయక్, డిచ్పల్లి బంజారా సేవా సంఘం సభ్యులు జగదీష్ నాయక్, సుధాకర్ నాయక్, శంకర్ నాయక్, బలరాం నాయక్, సంతోష్ నాయక్, వసంత్ నాయక్, రఘునాయక్ , రాథోడ్ తీర్మల్ నాయక్.. ఇందల్వాయి మండలం బంజారా సంఘం అధ్యక్షుడు తుకారం. రాజు నాయక్. అనిల్.ధర్పల్లి మండల బంజారా సంఘం అధ్యక్షుడు మెగావత్ మంగయా నాయక్, గౌరవ అధ్యక్షులు మెగావత్ దత్తు నాయక్, భదావత్ సేవలాల్, నిజామాబాద్ జిల్లా బంజారా సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ.. తదితరులు పాల్గొన్నారు

## మానసిక వికలాంగురాలపై అత్యాచారం చేసిన నిందితుని వెంటనే అరెస్టు చేయాలి

**సూర్య బోధన్**



బోధన్ మండలంలోని ఓ గ్రామంలో సభ్య సమాజం తరలించుకునేలా మానసిక వికలాంగురాలు అయిన ఓ యువతిపై ఆటో డ్రైవర్ అఘాయిత్యానికి పాల్పడ్డారు. సోమవారం సాయంత్రం ఒంటరిగా ఉన్న విషయం గమనించి తన ఆటోలో బలవంతంగా ఎక్కించుకొని ఊరు చివరన తీసుకెళ్లి అఘాయిత్యానికి ఒడిగట్టాడు. ఈ విషయాన్ని కొంత మంది గమనించిన విడిపించారు. ఈ విషయంలో దోషిని కాపాడే ప్రయత్నం చేయకుండా బోధన్ సీఐ, ఎస్సై ని కలిసి ఆటో డ్రైవర్ను వెంటనే అరెస్టు చేయాలని అన్నారు. వికలాంగుల రక్షణ చట్టం, ఎస్సీ ఎస్టీతో పాటు అత్యాచారం కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ కేసు విషయంలో కొంతమంది మైనార్టీ నాయకులు పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.. ఏదేమైనా పోలీస్ వ్యవస్థ మీద మాకు నమ్మకం ఉందని ఈ విషయంలో బాధితురాలికి న్యాయం చేసి వారి కుటుంబానికి రక్షణ కల్పించాల్సిందిగా కోరుతున్నాం. లేనిపక్షంలో బాధితురాలికి అండగా ఉద్యమాన్ని చేపడతామని తెలియజేస్తున్నామన్నారు. విహెచ్పిఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ, ఎమ్మార్పీఎ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య మాదిగ, బిజెపి మండల అధ్యక్షులు పసులోటి గోపి కిషన్, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు తాడం అబ్బాయ మాదిగ, భారతీయ ఎరుకల కులవృత్తుల సంఘం అధ్యక్షులు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.